# అంతరంగములో నున్నహరియే గతిగాక

అంతరంగములో నున్నహరియే గతిగాక చింతించి మొక్కితే దానే చేకొని రక్షించును ||పల్లవి||

పుట్టించిన కర్మమే పోషించకుండునట బెట్టుగా మనసే మఱపించునట
పట్టైనమేసే అసల బతిమాలింపించునట చుట్టములెవ్వరు యెంచిచూచిన బ్రాణికిని ||అంత||

పక్కన విత్తినభూమి పంట పండకుండునట యెక్కడా మాయే భ్రమయింపించునట
అక్కరతో జేసినపుణ్యమే కట్టివేసునట దిక్కు దెస యెవ్వరు యీదేహి గరుణించను ||అంత||

అసలబెట్టేపాయమే అటమటమౌనట సెసేసంసారమే జ్ఞానిచేయునట
వేసరక యింతకూ శ్రీవేంకటేశు డేలికట మోసపుచ్చేవారెవ్వరు ముదమే జీవునికి ||అంత||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla